## ః “ సుందరకాండ పఠనం” – శ్రీ త్యాగరాజ స్వామివారి కృతి – 15.04.2021 ః

01. పల్లవి : వందనము రఘునందన సేతు ।
బంధన భక్త చందన రామా ॥ ॥ వందనము ॥

02. చరణం : శ్రీదమా నాతో వాదమా నే ।
భేదమా ఇది మోదమా రామా ॥ ॥ వందనము ॥

03. చరణం : శ్రీరమా హృచ్చారమా బ్రోవ ।
భారమా రాయబారమా రామా ॥ ॥ వందనము ॥

04. చరణం : వింటిని నమ్ముకొంటిని శర- ।
ణంటిని రమ్మంటిని రామా ॥ ॥ వందనము ॥

05. చరణం : న్యాయమా నీకాదాయమా ఇంక ।
హేయమా మునిగేయమా రామా ॥ ॥ వందనము ॥

06. చరణం : క్షేమము దివ్య ధామము నిత్య ।
నేమము రామ నామము రామా ॥ ॥ వందనము ॥

07. చరణం : వేగరా కరుణాసాగరా శ్రీ ।
త్యాగరాజ హృదయాగారా రామా ॥ ॥ వందనము ॥

\- - -